విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 20, జనవరి 2023

అనారోగ్యంతో విద్యార్థిని మృతి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండల పరిధిలోని లింగదహాల్ గ్రామానికి చెందిన బోయ కౌసల్య 4వ తరగతి విద్యార్థిని అనారోగ్యం తో గురువారం మృతి చెందినట్లు మృతి చెందిన విద్యార్థిని తల్లిదండ్రులు బోయ రాజశేఖర్, రోజా తెలిపారు. విద్యార్థి ని పట్ల మండల విద్యాధికారి తిమ్మప్ప, ప్రధానోపాధ్యాయులు మల్లెశప్ప, నాగరాజు, సీఆర్పీ అమరేష్, ఉపాధ్యాయులు నాగభూషన్, శ్రీనివాసులు, ఇతర సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

అయిదుగురికి అస్వస్థత

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో ఓ కుటుంబం ఉదయం చిత్రాన్నం చేసుకుని తినడంతో ఫుడ్ పాయిజన్ కావడంతో అస్వస్థతకు గురయ్యారు. పట్టణంలోని పార్వతి నగర్ కు చెందిన హక్కులప్ప నీలమ్మ తమ పిల్లలతో కలిసి ఇంట్లో చిత్రాన్నం వండుకుని తిన్నట్లు తెలిపారు. తిన్న గంట సేపటి తర్వాత వాంతులు, విరోచనాలు కావడంతో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు వీరిని పరీక్షించిన తర్వాత తేల్చారు. అయితే అపాయం ఏమీ లేదని, చికిత్స చేశారు. వీరి పిల్లలు శ్రావణి, మణి , చరణ్ లకు కూడా చికిత్స చేసినట్లుగా డాక్టర్ తెలిపారు.

జొన్న పంట కోత ప్రయోగాలు

విశాలాంధ్ర-విడపనకల్లు: రైతులు తమ పంటలను కోత ప్రయోగాలు చేసుకోవాలని, దీంతో పంటల బీమాలో ప్రధాన పాత్ర పోషిస్తుందని గురువారం వేల్పు మడుగు, ఆర్ కొట్టల గ్రామం నందు జొన్న పంట కోత ప్రయోగాలు నిర్వహించడం

జరిగినది. 5.5 మీటర్స్ నందు రైతు జి నాగలక్ష్మి పొలం నందు 3.635 కేజీ లు బి. రాంప్రసాద్ పొలం నందు 5.685కేజీ లు దిగుబడి వచ్చిందని ఏఈఓ రాఘవేంద్ర తెలిపారు. విఏఏ కుల్లాయి నాయక్, రిలయన్స్ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, రైతులు, ఉపసర్పంచ్ పురుషోత్తం, శ్రీనివాసులు, వాలంటరీలు ఎర్రిస్వామి, రామాంజినేయులు, పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గుంతకల్లు : ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ భరోసా ఇస్తూ గుంతకల్లు నియోజకవర్గంలో ఎంతోమంది కుటుంబాలకు వైవిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆర్థిక సాయం చేస్తున్నారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో అనారోగ్యంతో ఉన్న వారికి నియోజవర్గంలో ఎంతో ఉపయోగకరంగా ఉచిత అంబులెన్స్ ను ఏర్పాటు చేశారు. గురువారం ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు ఎద్దుల శంకర్ ,కౌన్సిలర్ వై.సుధాకర్, కాకర్ల సురేష్ ,ఎల్లిపోగుల విరేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేలం పాట

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: మండల పరిదిలోని గురువారం ఉదయం 11 గంటలకు మల్లాపురం గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం ముందు జరిగిన వేలం పాటలో చింత చెట్లు లోని చింతపల సాయం, మల్లాపురం చేపల చెరువును వేలం వేయడమైనది. ఈ వేలం పాట లో చింత చెట్లను అత్యధికంగా రూ. 17,300 వేలంపాడి మల్లాపురం గ్రామానికి చెందిన బోయ నర్సింహులు తండ్రి బొజ్జన్న వేలం హక్కులు సాధించారు. చేపల చెరువును రూ.12,500 రూపాయలకు మల్లాపురం గ్రామానికి చెందిన నాగరాజు తండ్రి వన్నూరప్ప వేలం హక్కులు పొందడం జరిగిందని పంచాయితీ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.

గమ్యానికి సురక్షితంగా చేరండి

విశాలాంధ్ర-గుంతకల్లు : రోడ్డు ప్రమాదంలో ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని అధిక వేగం అత్యంత ప్రమాదకరమని గుంతకల్లు ఎం.వి.ఐ రాజబాబు పేర్కొన్నారు. గురువారం విడపనకల్లు/గుత్తి పట్టణంలో ప్రయాణికులకు డ్రైవింగ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎం.వి.ఐ రాజబాబు మాట్లాడుతూ కారులో ప్రయాణించే ప్రయాణికులు సీట్ బెల్ట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరాలని తెలిపారు. ద్విచక్ర వాహనాల్లో ప్రయాణించే ప్రయాణికులు హెల్మెట్ కచ్చితంగా ధరించి ప్రాణ రక్షణకు కవచంగా నిలుస్తుందన్నారు. ఆర్టీవో సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు..

విన్సెంట్ ఫెర్రర్ విగ్రహావిష్కరణకు సహకరించాలి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్ విగ్రహాన్ని అనంతపురం కలెక్టర్ రేట్ కార్యాలయం ముందర పునః ప్రతిష్టించడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకారం అందించాలని ప్రజాసంఘాలు దళిత సంఘాల నాయకులు కోరారు గురువారం కళ్యాణదుర్గంలో మాజీ ఎమ్మెల్యే హనుమంతచారిని కలిసి మద్దతు కోరారు అనంతపురంలో కలెక్టరేట్ ముందు గతంలో ఏర్పాటు చేసిన ఫాదర్ ఫెర్రర్ విగ్రహాన్ని రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా తొలగించారని అదే స్థలంలో పున ప్రతిష్టించ డానికి స్థానిక ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా అధికారులు అడ్డు తగులుతున్నారని ఇది

భావ్యం కాదని ప్రజాసంఘాల నాయకులు ఆరోపించారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు కౌన్సిల్ సభ్యులు మహదేవ్ తిరుపాల్ , హనుమంతరాయుడు బుడెన్, ఫెరర్ విగ్ర కమిటీ సభ్యులు జి ఎస్ ఎస్ నాయకులు తిప్పే నాయక్, ఎమ్మార్పీఎస్ నాయకులు సాకే గురుమూర్తి ,ఆర్కే రాజు, విజయ్ , గంగాధర ,తిప్పే స్వామి , రమేష్ ,తెలుగుదేశం నాయకులు మల్లేపల్లి నారాయణ కొల్లపురప్ప ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కేబీ నారాయణస్వామి , ఎమ్మార్పీఎస్ బి కే ఎస్ ఆనందు బంగి నాగ రమేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామాంజనేయులుఎమ్మార్పీఎస్ నాయకులు అక్కులప్ప పుల్లప్ప నారాయణస్వామి పాల్గొన్నారు.

పెరుగుతున్న రాజకీయ కక్షలు !

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: మండలం పరిధిలోని ఉన్న చదం గొల్ల దొడ్డి గ్రామంలో రోజురోజుకీ రాజకీయ కక్షలు పెరిగి పెద్ద ఎత్తున దారి తీసే అవకాశం ఉందని గ్రామ ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిదర్శనంగా ఇంతకుముందు అగ్నికు ఆహుతైన ద్విచక్ర వాహనం. గురువారం జరిగిన సంఘటన కక్షలకు దారితీస్తుందని గ్రామ ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో డొక్కా ముత్తప్ప కు చెందిన గడ్డి వామును ఒకటిన్నర లక్ష రూపాయిలు నష్టం జరిగిందని,

ముగ్గురు వ్యక్తులు అగ్గి పెట్టి పోయారని బాధ్యతలు ఆపోతున్నారు. కావున పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక నిఘా ఉంచి రాజకీయ కక్షులకు దూరంగా ఉంచి గ్రామ ప్రజలను కాపాడవలసిందిగా వారు కోరుతున్నారు.

మాట తప్పిన ప్రధాని మోదీ

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: దేశవ్యాప్తంగా రైతులు సంవత్సరం పాటు నల్ల చట్టాలపై చేసిన పోరాటానికి ప్రధాని మోదీ తలవంచి క్షమాపణలు చెప్పడమే కాకుండా ఆ చీకటి చట్టాలను రద్దు చేస్తామని ప్రకటించి నేడు మాట తప్పి మరోసారి అన్నదాతల ఆగ్రహానికి గురౌతున్నాడని సీపీఐ అనుబంధం ఏపి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున ప్రధాని నరేంద్ర మోదీ నిర్లక్ష్యాన్ని తప్పుబట్టారు. రైతుల పట్ల ప్రధాని మోదీ, ఏపి సీఎం జగన్ మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరుపై ఆంధ్ర ప్రదేశ్ రైతుసంఘాల సమన్వయ సమితి నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. రైతాంగ సమస్యలపై అఖిల భారత రైతుసంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 26 న దేశవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ ల వద్ద చేపట్టిన ట్రాక్టర్ ర్యాలీ గోడపత్రికలను గురువారం జిల్లా కేంద్రంలోని రైతుబజార్ లో వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ నల్ల చట్టాలను రద్దు చేసి రైతులు వేసే అన్నిపంటలకు జస్టిస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలుచేస్తామని హామీ ఇచ్చిన ప్రధాని మోదీ నేడు

ఆదిశగా దృష్టి సారించకపోవడం అన్నదాతలను దారుణంగా మోసం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఐ అను బంధం ఏపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నప్పయాదవ్, ఏపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, కౌలు రైతుసంఘం అద్యక్షుడు బాలరంగయ్య, ఎఐకెకెఎమ్ఎస్ జిల్లా కోశాధికారి రాయుడు,నాయకులు శివప్ప, రైతుకూలి సంఘం జిల్లా నాయకుడు చంద్రశేఖర్, రైతుసంఘం జిల్లా నాయకులు, మనోహర్,మధుయాదవ్, నేసే మధు,అరటివేముల గోపాల్ ,మారుతి,శివారెడ్డి,రాయుడు,పోతులయ్య, సోమశేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని కాల్వ గడ్డ కాలనీలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు క్యాట్ లెవల్-2లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం సుబ్బారెడ్డి గురువారము ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల కలలు నెరవేర్చడానికి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. అలాగే క్యాట్ లెవెల్-2 లాంటి పరీక్షలలో ప్రతిభ కనబరిచి ఇలాంటి బహుమతులు ఎన్నో అందుకోవాలని విద్యార్థు లకు సూచించారు. విద్యార్థులు ప్రతి కనవరచ దానికి సహకరించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియ జేసారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాబు, కోఆర్డినేటర్ రాధాకృష్ణ నాయుడు, డీన్ నాగభూషణం, ఇన్చార్జ్ నాగరాజు, ఉపాద్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

జెడ్పీ హైస్కూల్ తనిఖీ

విశాలాంధ్ర -శింగనమల: మండల పరిధిలోని పెరవలి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ని డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరాంరెడ్డి గురు వారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్కూల్లోని మధ్యాహ్న భోజనంను తనిఖీ చేశారు. అక్కడ అన్నం, పప్పు మాత్రమే విద్యార్థులకు వడ్డిస్తుం డడంతో మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని అక్కడున్న సిబ్బందికి తెలియజేశారు.

ఇళ్లను త్వరితగతిన నిర్మించి లబ్ధిదారులకు అందించాలి

గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇవ్వాలి

ఒక్కో ఇంటికి ఐదు లక్షలు ఇవ్వాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి

విశాలాంధ్ర-శింగనమల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఇళ్ల నిర్మాణానికి గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు స్థలం కేటాయించాలని, ఒక్కో ఇంటికి ఒక లక్షాఎనభై వేల రూపాయలుచాలని, ఐదు లక్షలు పెంచి ఇళ్ళ నిర్మాణాలు చేపట్టాలని, జగనన్న ఇళ్ల లబ్ధిదారులతో కలిసి ఇళ్ల నిర్మాణాలపై వారి అభిప్రాయాలు తెలుసుకునేందుకు గురువారం మండల కేంద్రంలోని జగనన్న లబ్ధిదారులతో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, నియోజకవర్గ ఇన్చార్జి పాల్యం నారాయణస్వామి, నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామిలు, సిపిఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రాము లబ్ధిదారులతో మమేకమై వారి సాధక బాధకాలను తెలుసుకొని అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 26 జిల్లాల్లో సుమారు 30 లక్షల మందికి జగనన్న ఇళ్లు చేశారేగాని నిర్మాణాలు చేపట్టడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. టిగో ఇళ్ల నిర్మాణం గత ప్రభుత్వం 80 శాతం

పూర్తి చేస్తే వైసిపి ప్రభుత్వం నాలుగేళ్లు గడిచిన మిగిలిన 20 శాతం పనులు కూడా పూర్తి చేయకుండా లబ్ధిదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. జగనన్న ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం ఒక లక్ష 50 వేలు ఇస్తే వైసీపీ ప్రభుత్వం కేవలం 30 వేల రూపాయలు కలిపి మొత్తంగా ఒక లక్షా ఎనభై వేల రూపాయలు ఇస్తున్నారని, ఇళ్ల నిర్మాణానికి ఆ సొమ్ము చాలదని అసహనం వ్యక్తం చేశారు. నియోజకవర్గ కార్య వర్గ సభ్యుడు వెంకటరాముడు, సిపిఐ మండల నాయకులు ఓబిరెడ్డి, లక్ష్మి రంగయ్య, తరిమెల మాజీ సర్పంచ్ రామకృష్ణ, ఆనంద్, సుధాకర్, ఓబులేసు, శ్రీనివాసులు, శివమ్మ, లక్ష్మీదేవి, ఆర్ మునేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు ప్రధానిని ఒప్పించండి

విశాలాంధ్ర-కూడేరు: ఫిబ్రవరిలో జరగే బడ్జెట్ సమవేశాలలో మాదిగల చిరకాల కోరిక అయిన ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ బిజెపి జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి, శ్రీనివాస్ని మరియు ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జి జిల్లా ఉపాధ్యక్షులు కొనగొండ్ల రాజేష్లను వి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న కోరారు. ఈ సందర్భంగా విహెచ్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ గతంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ నేటికీ ఎనిమిది సంవత్సరాలైనా ఆ ఊసే ఎత్తడం లేదని, తక్షణమే ఫిబ్రవరిలో జరిగే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో మాదిగల చిరకాల కోరిక అయిన వర్గీకరణను వెంటనే పార్లమెంట్లో ఆమోదం తెలిపి అమలు చేయాలని ఆయన బిజెపి నాయకులను కోరారు. బిజెపి నాయకులు లలిత్ కుమార్, బి జె పి నాయకులను కోరారు. వి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న తో పాటు మహాజన సోషలిస్ట్ పార్టీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు స్వామాట్ కే బి మదు, విహెచ్పిస్ సురప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ మోడల్ పరీక్ష

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో పోలీస్ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న యువతకు గురువారం కానిస్టేబుల్ మోడల్ పరీక్ష నిర్వహించారు.ఉదయం 10.30 నుండి 6 గంటల వరకు నగర శివార్లలోని బళ్ళారి బైపాస్ వద్ద ఎమ్ ఎస్ ఎంటర్ప్రైజెస్,తేజ కోచింగ్ సెంటర్లలో పరీక్ష ను ఏర్పాటు చేశారు.మోడల్ పరీక్ష కు సుమారు 150 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అంతకుముందు కానిస్టేబుల్ మోడల్ పరీక్ష ప్రశ్నాపత్రాన్ని మాజీ ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకుడు రమణ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్,అధ్యక్షుడు ఆనంద్ కుమార్, నగర కార్యదర్శి మోహన్ కృష్ణ, రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ధనుంజయ, ఆఫీస్ బేరర్లు శ్రీకాంత్, లిఖిల్, రాంబాబు, షకీల్, సాయి ,పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర-గుంతకల్లు : రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని పేద ప్రజలకు ఇల్లు ఇవ్వాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల స్థలాలు పంపిణీల కార్యక్రమంలో భాగంగా గురువారం గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో అయ్యవారిపల్లి గ్రామంలో 90 మందికి ఆయన చేతుల మీదగా ఇంటి పట్టాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వెంకటలక్ష్మి అధ్యక్షతన వహించారు.ముఖ్య అతిథులు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి,గుంతకల్లు తాహశీల్దార్ బి.రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైవిఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని పేద ప్రజలకు నివాసాలు ఇవ్వాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని అందులో భాగంగానే ఇల్లు లేని పేద ప్రజలకు సొంతింటి కళ నెరవేరుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ మహేశ్వర్ రెడ్డి, మండల ఎంపీపీ బీ.వి.మాధవి,మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ వి ఆర్ మోహన్ ,అయ్యవారిపల్లి వైసీపీ ఇన్చార్జ్ శివరాం రెడ్డి, వైసిపి నాయకులు జయరాం రెడ్డి,గోవిందు నాయక్ పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవు

విశాలాంధ్ర-గుంతకల్లు : వై.వెంకట్రాంరెడ్డి గుంతకల్లులో ప్రజల మన్ననలు పొంది ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. అయితే ఆయన శాసనసభ్యులుగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఇబ్బందుల్లో ఉన్న ప్రతి ఒక్కరికి ఆపదగా నిలుస్తున్నారు. తండ్రి బాటలోనే తనయురాలు మున్సిపల్ వైస్ చైర్మన్ నైరుతి రెడ్డి తన శైలిలో ఇబ్బందుల్లో ఉన్న పేద వారికి ఆర్థిక సహాయం అందజేస్తూ ప్రజలలో మన్నాళ్లు పొందుతుంది.గురువారం నిరుపేదలైన బోయ మస్తానమ్మ కుమార్తె వివాహానికి తాళిబొట్టు మెట్టెలు ఆర్థిక సాయం అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలతో ప్రజలలో వెళ్లి ప్రజా సమస్యలపై నేరుగా తెలుసుకుంటూ సమస్యలను పరిష్కరించే దిశగా వెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువ నాయకులు మంజునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

రహదారి భద్రతా సూచనలు పాటించాలి

విశాలాంధ్ర-విడపనకల్లు: జాతీయ రహదారి భద్రతా సూచనలు తప్పక పాటించాలని గుంతకల్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజాబాబు తెలిపారు. గురువారం జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలలో

భాగంగా విడపనకల్లుక మండల కేంద్రమంలోని స్థానిక పోలిస్ స్టేషన్ ఆవరణలో మిని లారీ, ఆటో, టాక్సీ డ్రైవర్లకు జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంతకల్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజాబాబు, ఉరవకొండ గ్రామీణ సిఐ బి. శేఖర్ మాట్లాడుతూ అందరూ వాహన దారులు ప్రయాణంలో రహదారి భద్రత సూచనలు తప్పక పాటించాలని తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: యన్. హెచ్. యం ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ను జిల్లా వైద్యాధికారి డాక్టర్ డాక్టర్ కే వీరబ్బాయి , అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత , జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డాక్టర్ యుగంధర్ , జిల్లా క్షయ నివారణా అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ , డీపీఎం ఒ డాక్టర్ చేన్నకేశవులు , అడ్మినిస్ట్రేటివ్ అధికారి మోసెస్ ప్రభాకర్ , ఎన్ హెచ్ ఎం డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ కిషోర్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యన్.హెచ్. యం ఉద్యోగులు డి.యం %d% హెచ్ ఓ దృష్టికి వరుసగా 5 రోజుల సెలవులను ఉపయోగించు కొనెలా తగిన ఆదేశాలను ఇవ్వాలని అడుగగా జిల్లా వైద్యాధికారి ఇటీవల హెచ్ ఆర్ ఐ ఎస్ వెబ్సైట్ నందు ఉపయోగించుకొనే లీవు ల సంఖ్యను 2 నుండి 5 మార్చారు మీరు కా వాలాంటే 5 రోజల సాధారణ సెలవులను ఉపయోగించు కోవచ్చని తెలియజేశారు. ఈ సందర్భంగా గౌరవ జిల్లా వైద్యాధికారి కి ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు పుష్పగుచ్చం ఇచ్చి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఎన్ హెచ్ ఎం జె ఏ సి గౌరవ అధ్యక్షులు శ్రీధర్ బాబూ, అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, జయవర్ధన్, వేణుగోపాల్, మహేష్, ప్రేమ్, శ్రీనివాస్, రామలింగ, రామ శివారెడ్డి, నారాయణ, ఖాదర్, సుమన్, నారాయణ స్వామి, సుబ్బు, తులసి, రేవతి, శశికళ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Prl. District Judge, Ananthapuramu
E.P. No: 816/2022
in A.A.No: 13/2022

Between:
Shriram City Union Finance Ltd. Branch-2, Ananthapuramu Rep. by its Authorized Signatory, B. Anand.... D.Hr.
And
K. Imran khan and others ...J.Drs

Notice to J.Dr No:2

J. Dr No: 2. S.Ibrahim s/o S. Ismail, D/No: 9-2-338, Raninagar, old Road, Ananthapuramu occ: office Subordinate in circle office ID NO: 00017424 in APCPDCL office, old town. Sangameswara circle. Ananthapuramu
పై నెంబరు కేసులో 2వ J.Dr అయిన మీ హాజరు నిమత్తం 25-01-2023 వ తేదీ ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

A. Suresh kumar,
Advocate. Ananthpuramu
Cell: 9440204098

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL BEFORE THE DISTRICT JUDGE, ANANTHAPURAMU
M.V.O.P. NO. 171/2022

BETWEEN:
Talari Mani & 2 others...petitioners
AND
Shaik Rafi & 2 others...
Respondents

Notice to:
1) Shaik Rafi S/o Vannur Sab
2) Shaik Javeed S/o Shaik Rafi
Both are Residents of D.No. 4-1-994-a-A M.G. Road, Ananthapuramu

Sirs,
WHEREAS THE PETITIONERS FILED THE ABOVE CASE AGAINST BOTH OF YOU AND ANOTHER CLAIMING COMPENSATION FOR THE DEATH OF PETITIONERS HUSBAND IN THE MOTOR ACCIDENT, YOU ARE HERE BY WANTED TO APPEAR IN PERSON OR BY PLEADER DULY INSTRUCTED BEFORE THE HON BLE COURT ON 01-02-2023 AT 10-30 A.M., TO SHOW CAUSE AGAINST THE PETITION,FAILING WHICH THE SAID PETITION WILL BE HEARD AND DETERMINED BY EX PARTE

//By Court Order//

Sri N. Jayaram,
Advocate, Ananthapuramu

సంక్షేమ రథసారథి సీఎం జగన్

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: రాష్ట్రంలోని ప్రజలను, కష్టాలను తెలుసుకుని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతూ కష్టాలను తీరుస్తున్న సంక్షేమ రథసారథి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అని ఆయన్ని అందరూ ఆశీర్వదించాలని మరో సారి ముఖ్యమంత్రి చేయాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కాదలురు గ్రామ పంచాయతీ నందు పాత హడగిలి గ్రామం మరియు దొడగట్ట పంచాయతీ పరిధిలోని ఎస్ఆర్ కోట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయారు. అర్హత కలిగి సంక్షేమం పథకాలు అందనివారిని గుర్తించి ఆలాంటి వారికి కూడ సంక్షేమం పథకాలను వర్తింపు చేయడమే లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తునమని తెలిపారు. ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి లబ్దిదారులకు సక్రమంగా అందుతున్నాయి లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కుటుంబానికి ఎంత లబ్ది చేకూరిందో వారికి వివరిస్తూ సంక్షేమం పథకాలు బావుట కరపత్రాలను పంపిణి చేశారు. మీ మండల ఎంపిడిఓ శ్రీ భాస్కర బాబు, తహశీల్దార్ సుబ్రమణ్యం ప్రసాద్, సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీ భోజ్ రాజ్ నాయక్, మండల కన్వీనర్ వన్నూర స్వామి , జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్ర నాథ్ రెడ్డి, సర్పంచ్లు శ్రీనివాసులు రెడ్డి, మల్లికార్జున, రాళ్ల తిమ్మరెడ్డి, కల్యం నాగారాజు, పరమేశ్వర, హనుమంతరెడ్డి, బొమ్మన్న, పెద్ద అంజనేయ,ఎంపీటీసీ సభ్యులు సురేష్, కాదలురు గ్రామ పంచాయితీ సర్పంచు లీలావతి హనుమంత రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కల్యం అనిత సురేష్, దొడగట్ట గ్రామ పంచాయతీ సర్పంచ్ లక్ష్మీదేవి పెద్ద అంజనేయ, మండల వైసిపి నాయకులు తొండే వెంకటేశ్, ప్రకాశ్ రెడ్డి, గంగిరెడ్డి, నాగయ్య, లక్ష్మిరెడ్డి, వెంకటరెడ్డి, ఓంకార్, చిన్న అంజనేయ, నడపన్న, యల్లప్ప, వన్నురస్వామి, గ్రామ సచివాలయం ఉద్యోగులు,గ్రామ వాలంటీర్లు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

విడపనకల్లు: ప్రజా సంక్షేమమే వైయస్ జగన్ ప్రభుత్వ ధ్యేయమని, ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తోందని, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఉరవకొండ నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి అన్నారు. విడపనకల్లు మండల పరిధిలోని గడేకల్లు గ్రామ రెండవ సచివాలయం పరిధిలో రెండవ రోజు గురువారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, వైయస్ఆర్ సీపీ నాయకులు విశ్వేశ్వర్రెడ్డికి ఘన స్వాగతం పలికారు. మండల ఎంపిపి పుష్పవతి, మండల కన్వీనర్ బసన్న, జడ్పీటీసీ హనుమంతు, సర్పంచ్ సుశీల, ఎంపిటిసి ఓబుళేష్, ఉమాశంకర్, హంపయ్య, మాజీ సర్పంచ్ భీంరెడ్డి, పంపాపతి ,కేశన్న, రాజశేఖర్, రామాంజనేయులు, రామాం జినరెడ్డి, వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 20, జనవరి 2023

వాహనదారులకు అవగాహన

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని కియా ఇండస్ట్రియల్ ఏరియా పోలీస్ స్టేషన్ పరిధిలో కియా అనుబంధ కంపెనీ సంగ్వు హై టెక్ కంపెనీలో ఉద్యోగుల అందరితో సమావేశం ఏర్పాటు చేసి రోడ్డు భద్రత గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు మీద మరియు ఏమరు పాటు, నిర్లక్ష్యం, అతివేగం, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఓవర్ లోడ్, రాంగ్ రూట్ ప్రయాణం, హెల్మెట్ లేవపోవడం, వాహనానికి వాహనానికి తగిన దూరం పాటించక పోవడం, హై వే మీద రాంగ్ పార్కింగ్ చేయటం లాంటి మొదలగు వాటి వల్ల జరుగుతున్న ప్రమాదాలు వల్ల ప్రాణాలు కోల్పోవడం, శాశ్వత అంగవైకల్యం వాహనాలు డ్యామేజ్ కావడం జరుగుతున్నవి అని వాహనదారులకు ఎస్ఐ వెంకటరమణ మరియు సిబ్బంది తెలియజేయడం జరిగింది.

104 సేవలపై మాజీ ఎమ్మెల్సీ ఆరా

విశాలాంధ్ర - అగళి : మండలం లోని గ్రామల్లో వైద్యా చికిత్స ల కోసం నిర్వహించే 104 వైద్యా సర్వీస్ ల పై గురువారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆరా తీశారు. హుళ్లేకేరా పంచాయతీ లో గురువారం మన రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమానికి హాజరై న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హుళ్లేకేరా దేవరాహళ్లి తాండ లో 104 వాహనం ద్వారా అందిస్తున్న వైద్యాసేవలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా 104 డాక్టర్, సిబ్బంది తో అయన మాట్లాడారు. రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యాసేవలు అందించాలని 104 సిబ్బంది కి సూచించారు. మందుల కొరత ఉంటే చెప్పాలని తాను కమిషనర్ తో మాట్లాడి మందుల కొరత లేకుండా చూస్తానని అయన తెలిపారు. జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ కుమార్ స్వామి, విశ్రాంత ఉద్యోగి డాక్టర్ కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ నరసింహాప్ప, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శివకుమార్, నాయకులు రాజన్న పాల్గొన్నారు.

బాధితుల పక్షాన సీపీఐ పోరుబాట

టిడ్కో ఇళ్లను తక్షణం స్వాధీనం చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని ప్రెస్ క్లబ్ నందు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం వేమయ్య యాదవ్ అధ్యక్షతన పత్రిక విలేకరుల సమావేశం గురువారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ, మన జిల్లాలో ఇల్లు లేని నిరుపేదలు చాలామంది ఉన్నారని, జగనన్న ఇంటి నిర్మాణానికి ఒక లక్ష 80000 ఐదు లక్షలకు పెంచాలని జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని టిడ్కో ఇళ్లను తక్షణం స్వాధీనం చేయాలన్నారు.నవరత్నాల్లో భాగంగా, రాష్ట్రంలో 'అందరికీ ఇప్పుడే పేరుతో 'సిపిఐ పోరుబాటకె నిర్మాణం చేపట్టడం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్రవ్యాప్తంగా 2మాసాల దశలవారీ పోరాటానికి శ్రీకారం చుట్టిందని. ఈ టిడ్కోపోరాటంలో ప్రజలు భాగస్వాములు కావాలని భారత కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి చేస్తున్నదన్నారు.టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకుతక్షణం స్వాధీనం చేయాలన్నారు. సీఎం జగన్ ఎన్నికల ముందుప్రకటించిన నవరత్నాల్లో భాగంగా, అందరికీ ఇళ్ళు అన్ననినాదంతో 2019 జూలై 1న రాష్ట్రంలో 9024 జగనన్న కాలనీలు,నాలుగేళ్లలో 27 లక్షల ఇళ్ళ నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ,మొదటి విడత 2019 ఆగస్టు 26 నాటికి 15,03,810 ఇళ్ళపూర్తి చేయడంలో ఘోరంగా విఫలమయ్యింది. రాష్ట్రంలో 30న లబ్ధిదారులతో మండల,ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పట్టణ మరియు గ్రామీణప్రాంతాల్లో ఇళ్ళు మంజూరు చేసినప్పటికీ, కాలనీలలో మౌలికసదుపాయాల కల్పన, నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ధరలపెరుగుదల ప్రభావంతో లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి ముందుకురాకపోవడంతో, ప్రభుత్వ లక్ష్యం నెరవేరలేదు.నియోజకవర్గం, జిల్లాకేంద్రాల్లో జనవరి 17 నుంచి 30 వరకు సంతకాలు సేకరణ, 30న లబ్ధిదారులతో మండల నియోజకవర్గం, జిల్లా కేంద్రాలలోబాధితులతోరౌండ్ టేబుల్ సమావేశాలుఫిబ్రవరి 6న కలెక్టరేట్ల వద్దధర్నాలు చేస్తామన్నారు. సీపీఐ నాయకు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ ఇస్మాయిల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి బయన్న తో పాటు ఏఐవైఎఫ్ డిస్టిక్ సెక్రెటరీ కుళాయిపుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటికకు స్థలం కేటాయింపు

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువులోని ఎస్సీ కాలనీ ప్రజలకు ధర్మవరం రోడ్డు నందు రైల్వే ట్రాక్ పక్కన స్థలాన్ని రెవిన్యూ అధికారులు కేటాయించారని మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి గోపాల్ తెలిపారు. సర్వేనెంబర్ 369 లో ఒక ఎకరా 75 సెంట్లు స్థలాన్ని మంజూరు చేశారన్నారు. వీటిని వారు వినియోగించుకోవాలని వారు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-పెనుకొండ: నగర పంచాయతీ నందు గురువారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్ పెనుకొండ మండల పరిధిలోని మరవపల్లి గ్రామంలో నిర్మిస్తున్నటు వంటి శ్రీ మైలార లింగేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం మరియు విగ్రహ ప్రతిష్ట కొరకు తన వంతు సహాయంగా 5,000 రూపాయలు మొత్తాన్ని గుడి పెద్దలైన తిప్పన్న, మల్లయ్య, హనుమంతప్ప, నాగరాజు, మైలప్ప, ఓబులేసు నారాయణ మంజునాథ్ లకు, అందజేశారు.

రికార్డుల పరిశీలన

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఎంపీడీవో కార్యాలయాన్ని కదిరి డిఎల్‌డిఓ శివారెడ్డి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. గురువారం కార్యాలయంలోనే రికార్డులను పరిశీలించారు. రికార్డులను సక్రమంగా పొందుపరచాలని సూచించారు. మండలంలోని సచివాలయాలను పర్యవేక్షణ నిర్వహించాలని ఎంపీడీవో కు సూచించారు. ఆయుష్మాన్ భారత్ సచివాలయాల్లో సిబ్బంది రైతులతో ఈ కేవైసీ చేయించాలన్నారు. సకాలంలో విధులకు హాజరై ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు తెలియ చెప్పాల అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతా సూచనలు తప్పక పాటించాలి

విశాలాంధ్ర-కదిరి: జాతీయ రహదారి భద్రతా సూచనలు తప్పక పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారి హరి బాబు తెలిపారు.గురువారం జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా కదిరి పట్టణంలో కాలేజ్ గ్రౌండ్ నందు పట్టణంలోని లారీ, మిని లారీ, ఆటో, టాక్సీ మరియు స్కూల్ బస్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ హాజరైయ్యారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అంద రూ రహదారి భద్రత సూచనలు తప్పక పాటించాలని, పాటించడం వలన ప్రమా దాల సంఖ్య తగ్గించవచ్చునని తెలిపారు. ఎన్.కరుణా సాగర్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి ఎన్ కరుణాసాగర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ హరి బాబు, పాల్గొన్నారు.

22న కల్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని బసవన్న కట్ట వీధి లో 22, 23వ తేదీ తేదీలలో రెండు రోజులపాటు త్రిలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉమా త్రిలింగేశ్వరుల కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ జెన్నే వెంకటేష్, జెన్నే సురేషులు గురువారం తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 22వ తేదీ ఆదివారం గంగపూజ, గోపూజ, యాగశాల ప్రవేశం, మహా గణపతి హెూమం, సమగ్రహ హెూమము, అష్టోత్తర పూజలు 23వ తేదీన కళాశార్చన, ఉత్సవమూర్తులకు ప్రాణ ప్రతిష్ట, తదుపరి పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించబడునని తెలిపారు.

సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ప్రస్తుతం పట్టణంలో 08 లో సర్వేనెంబర్లు 508,515-2,532,533-1,533-3, లపై సర్వేలు వేగవంతంగా సచివాలయ ఉద్యోగులు నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం మున్సిపల్ కార్యాలయంలో సచివాలయాల అడ్మిన్ కార్యదర్శులకు, రెవెన్యూ కార్యదర్శిలకు, టౌన్ ప్లానింగ్ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఇటీవలే కలెక్టర్ కు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి 08 రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఇవ్వాలన్న ప్రజల కోరికపై నేడు కలెక్టరేట్ కార్యాలయం ద్వారా సంబంధిత వివరాలు తెలపాలన్న ఉత్తర్వులు మేరకు సర్వేలో గల వివరాలను చేసేందుకు ఈ సమావేశమును నిర్వహించడం జరిగిందన్నారు. మున్సిపల్ ఈ ఈ.సత్యనారాయణ, డి ఈ.వన్నూరప్ప, శివ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్లను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-సోమందపల్లి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆధార్ సెంటర్ లను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలియజేశారు. ప్రజలు విద్యార్థులు తమ ఆధారులలో ఏవైనా మార్పులు, చేర్పులు ఉంటే ఆధార్ సెంటర్లలో మార్పులు చేయించుకోవాలని ఎంపీడీవో తెలిపారు. ఈనెల 19, 20, 21 తేదీలలో స్థానిక ఉన్నత పాఠశాలలో మూడు రోజులు అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-గోరంట్ల: ద్విచక్ర వాహనం నుండి క్రిందపడి వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. ముద్దనూరు నుండి కూలి పనుల కోసం కృష్ణ (40) మరియు అతని మేనల్లుడు సురేష్ లు బెంగళూరుకు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా గోరంట్ల మండలంలోని బూడిద గడ్డపల్లి వద్దకు వెళ్లగానే గుంతలో అదుపుతప్పి క్రింద పడడంతో కృష్ణ తలకు ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 వాహనంలో గోరంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవం చేయించుకోవాలి

విశాలాంధ్ర- పగిరి: గర్భవతులు తగిన జాగ్రత్తలు పాటిస్తూ ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రసవం చేయించుకోవాలని వైద్యాధికారి డాక్టర్ స్వరూప రెడ్డి తెలిపారు.

గురువారం నాడు పరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ స్వరూప రెడ్డి ఆధ్వర్యంలో ఏఎన్ సి క్లినిక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యాధికారి మాట్లాడుతూ గర్భవతులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేయించుకోవాలని తెలిపారు. గురువారం నిర్వహించిన ఏఎన్ సీ క్లినిక్ నందు 42 మంది గర్భవతులకు పరీక్షలు నిర్వహించారు. ఏఎన్ సి క్లినిక్ హాజరైనటువంటి గర్భవతులకు, వారి సహాయకులకు దివ్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ పరిగి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో పౌష్టికాహార భోజనం ఏర్పాటు చేశారు.

బ్రహ్మ బాబాకి శ్రద్ధాంజలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యా లయంలో ప్రజాపిత బ్రహ్మ బాబా 54వ పుణ్యస్మృతి దినమును అత్యంత వైభవంగా బ్రహ్మకుమారి కుమారులందరూ జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటమునకు పుష్పాలతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సేవా సంచాలకురాలు రాధా అక్క మాట్లాడుతూ ప్రజాపిత బ్రహ్మ బాబా చేసిన సేవలను వారు వివరించారు. బ్రహ్మకుమారి సంస్థకు వ్యవస్థాప కులుగా ఉన్నారని, వారి విశేషతలను, గుణాలను, చరిత్రను వివరించారు. బ్రహ్మ బాబా యొక్క త్యాగము తపస్సు సేవలు ద్వారా అనేకమంది స్వ పరివర్తనకు నియమితులయ్యారని తెలిపారు.

గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే సర్వే పనులను అడ్డుకున్న గ్రామస్తులు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే సర్వే పనులను మండల పరిధిలోని మలక వేముల క్రాస్ కొండగట్టుపల్లి గ్రామాలలో గురువారం ధర్మవరం ఆర్డీవో తిప్పే నాయక్ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను గ్రామస్తులు అడ్డుకున్నారు. రైతులు తమకు ప్రభుత్వం

ఎంత మేరకు నష్టపరిహారం చెల్లిస్తారో తెలుపవలెనని, లేనిచో సర్వే పనులు జరగనివ్వమని రైతులు తెలిపారు. తామందరూ ఎన్నో ఏళ్లుగా తాతల కాలం నాటి నుండి ఈ భూమిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నామని, ఈ భూమి పోతే మాకు చావే గితి అని పలు గ్రామాలలోని రైతులు ధర్మవరం ఆర్డీవో తిప్పేనాయక్ కు తెలపారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గ్రామాలలోని రైతులందరి సమస్యలను విని మీ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులందరికీ తగు న్యాయం జరిగేలా చూస్తామని, అంతవరకు ప్రభుత్వ సర్వేను అడ్డుకోకూడదని ధర్మవరం ఆర్డిఓ తిప్పే నాయక్ రైతులకు తెలపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ తిప్పే నాయక్ తో పాటు ముదిగుబ్బ సిఐ కంబగిరి రాముడు, ముదిగుబ్బ ఎస్సై హేమంత్ కుమార్, పట్నం ఎస్సై శరత్చంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా తిరు కల్యాణ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ఆర్యవైశ్య కొత్త సత్రంలో గురువారం శ్రీరామ భజన

మందిరం ఆధ్వర్యంలో శ్రీ గోదా రంగనాథ తీరు కల్యాణ వేడుకలు అత్యంత వైభవంగా వేద మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ నిర్వహించారు. అర్చకులు శ్రీనాథ్ శర్మ, పవన్ కుమార్ శర్మలు ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవ వేడుకలు శ్రీరామ భజన మందిరం కమిటీ దేవతా కృష్ణమూర్తి, కోటి లక్ష్మీ వెంకటేశ్వర్లు, సంజీవ రాయుడు, జయంతి ప్రసాదుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. అర్చకులు మూల విరాట్ విగ్రహాలకు గంగా పూజ, నిరాటోత్సవం, కన్యాదానం, మాంగల్య పూజ ,మాంగల్య ధారణ లాంటి వేదమంత్రాలతో కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయంతి ప్రసాద్, శ్రీ గోదా మహిళా మండలి గీత, శశికళ, కళావతి, స్వాతి, జ్యోతి, అనిత, ప్రతిభ, మాధవి, ప్రశాంతి లతోపాటు అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నరు.

టీడీపీతోనే రాష్ట్రానికి మనుగడ

విశాలాంధ్ర - అగళి : రానున్నా ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి నిచేస్తేనే రాష్ట్రానికి మనుగడ సాధ్యమౌతుందని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. మండల పరిధిలోని హుళ్లేకేరా, దేవరాహళ్లి పంచాయతీలోని గాయత్రికాలనీ హుళ్లేకేరా తాండ హుళ్లేకేరా గ్రామాంలో గురువారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగాగుండుమల తిప్పేస్వామి తోపాటు నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హుళ్లేకేరా గ్రామం లో ని మారెమ్మ దేవాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో నిత్యవసర సరుకులు, బస్సు, కరెంట్ చార్జీలు, గ్యాస్ ధరలు ఆకాశా నంటాయని ప్రజలకు వివరించారు. చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలకు జగన్ ప్రభుత్వం అన్ని విధాలుగా అన్యాయం చేసిందని పేర్కొన్నారు. జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ కుమార్ స్వామి, డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ నరసింహప్ప, మాజీ సింగల్విండో అధ్యక్షులు శ్రీనివాస్, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, మాజీ సర్పంచ్ క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, మండల ప్రధాన కార్యదర్శి జయన్న, సౌకత్ ఆలీ, మాజీ కన్వీనర్ ముకుందప్ప, కోడిపల్లి సర్పంచ్ నరసింహమూర్తి, రమేష్, ఇరిగేపల్లి మాజీ సర్పంచ్ నింగప్ప, డైరెక్టర్ మంజు, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు భూతారాజు, మాజీ వైస్ ఎంపీపీ మల్లేష్, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నంద కుమార్, ఎచ్ డి హళ్లి పంచాయతీ సీనియర్ నాయకుడు టిపూడి రాజన్న, సీనియర్ రిపోర్టర్ శివప్ప, మెంబెర్ సి.రంగనాథ్, దేవరాజు, నింగరాజు, పవన్, క్లస్టర్ ఇంచార్జ్ మంజునాథ్, రఘు, లోకేష్, భూతారాజు, నటరాజు, మాజీ సర్పంచ్ చలపతి, రాజన్న, రంగనాథ్, ఆనంద్,కృష్ణ నాయక్,రాంప్లీనాయక్, గోవిందా నాయక్, మరియప్ప, లక్ష్మీపతి, మంజునాథ్, నారాయణప్ప, గాయత్రీ కాలనీ బూత్ ఇంచార్జ్ నరాసేగౌడ, కావలప్ప, జయన్న, రాజు, బాబు, మాజీ డీలర్ కె మల్లేష్, ఎం.రంగప్ప,మిసే నాగరాజు,మాజీ డీలర్ రంగనాథ,టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తచెరువు: రాష్ట్రంలో జగన్ పాలనలో ప్రజలు అనేక సమస్యలకు గురవుతున్నారని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తెలిపారు. ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని మండల పరిధిలోని ఇరగంపల్లి, వంగంపల్లి గ్రామాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ముందుంటే అప్పులు చేసి సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, టిడిపి నాయకులు నాగేందర్, ప్రసాద్, రామ్మోహన్, సుబ్రహ్మణ్యం, గురప్ప, బోయ రాజు, గాజుల చంద్రమోహన్, జయరాం, వెంకటనారాయణ, వెంకటేశు, చికెన్ సెంటర్ నాగేంద్ర, సైకిల్ షాప్ బాబా, ఇద్దైతుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వేమన జయంతి

విశాలాంధ్ర-పెనుకొండ: సబ్ కలెక్టర్ కార్యాలయం లో గురువారం ప్రజా కవి వేమన జయంతో త్సవాలను ప్రభుత్వ లాంఛనాలతో సబ్ కలెక్టర్ కార్యాలయంలోని భువన విజయమునందు సబ్ కలెక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాహసిల్దార్ సువర్ణ మరియు ఏపీపీ భాస్కర్ రెడ్డి, లెక్చరర్ విజయభాస్కర్ రెడ్డి, మారుతి, ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో అనేకమంది రెడ్డి సోదరులు ఆత్మీయ కలయికతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా జెండా ఊపి వేమన యొక్క చిత్రపటాన్ని పట్టణంలోని పురవిదుల గుండా ఊరేగించారు. నియో జకవర్గంలోని ఐదు మండలాల రెడ్డి సోదరులు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: మండల కేంద్రంలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో యోగివేమన జయంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు యోగివేమన చరిత్రను స్మరించు కున్నారు. మండల కన్వీనర్ బాబు, నర్సిరెడ్డి, జడ్పిటిసి మెట్టు గోవిందరెడ్డి, మండల వైస్ ఎంపీపీ వసల నరసింహారెడ్డి, సీనియర్ నాయకుడు సత్యనారాయణ రెడ్డి, ఎస్ టి డి శ్రీనివాస్ రెడ్డి, కోటంపల్లి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ధర్మవరంటౌన్: తెలుగు భాషకు ఖండాంతర ఖ్యాతిని ఆర్జించి పెట్టిన సుప్రసిద్ధ కవి యోగి వేమన అని ప్రధానోపాధ్యాయులు ఆనంద భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పోతుల నాగేపల్లి ప్రభుత్వ పాఠశాలలో యోగివేమన జయంతి వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు జరుపుకున్నారు. తొలుత వేమన చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులు అరవిందు, చలపతి, జయప్రద, విద్యార్థులు పాల్గొన్నారు.

సోమందపల్లి: మండల కేంద్రంలోని కొత్తపల్లి క్రాస్ లో గురువారం నాడు యోగి వేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ సర్కిల్లో గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కొత్తపల్లి క్రాస్ నుండి వైఎస్ఆర్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ లలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వేమారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. స్థానిక ఎంపీడీవో వెంకటేశ్వర్లు, స్థానిక ఎస్సై విజయ్ కుమార్, ఈ ఓ ఆర్ డి నాగరాజు రావ్, వైకాపా మండల కన్వీనర్ నారాయణరెడ్డి, ఎల్లారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి, విశాలాంధ్ర రిపోర్టర్ రఘునాథ్ రెడ్డి, ఆంధ్రప్రభ రిపోర్టర్ సుధీర్ రెడ్డి, స్టోర్ డీలర్ రవీంద్రారెడ్డి, లక్ష్మిరెడ్డి, డాబా అంజన్ రెడ్డి, కర్ర సంజీవరెడ్డి, అశ్వత్తమ్మ, ఆదినారాయణ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నందకుమార్ రెడ్డి, సూర్య ప్రతాప్ రెడ్డి, పెద్ద ఎత్తున రెడ్డి కులస్తులు పాల్గొన్నారు.

గోరంట్ల: రెడ్డి కులస్తులు జాతి అభివృద్ధి కోసం ఐక్యతతో మెలగాలని వర్గ విభేదాలను పక్కనపెట్టి ప్రతి ఒక్కరిని ఆదుకునే కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. గురువారం గోరంట్ల పట్టణంలోని ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ నందు ప్రజా కవి యోగివేమన వేమారెడ్డి జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రఘురామి రెడ్డి,బూదిలి వేణుగోపాల్ రెడ్డి, పాటూరి శంకర్ రెడ్డి, రంగారెడ్డి సమరసింహారెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, వెంకట శివారెడ్డి, రఘురాం రెడ్డి ముసలి రెడ్డి తో పాటు రెడ్డి కులస్తులు యోగి వేమారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, అదేవిధంగా ఆయన చేసిన సేవలు ఆయన రచించిన రచనలు కవిత్వాలపై వివరించారు. . ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రెడ్డి కులస్తులు మండలంలోని అన్ని గ్రామాల నుండి పాల్గొన్నారు.

ధర్మవరంటౌన్: యోగివేమన పద్యాలు నేడు అందరికీ ఆదర్శం అయ్యాయని ప్రధాన గ్రంథాల య శాఖ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలి పారు. గురువారం గ్రంథాల యంలో పాటకుల నడుమ యోగివేమన జయంతి వేడుకలను నిర్వహించారు. తదుపరి వారి చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. రమణ నాయక్, శివమ్మ, సత్యనారాయణ, గంగాధర్, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తచెరువు: శాఖ గ్రంథాలయంలో యోగివేమన జయంతి వేడుకలను గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన బోధనలతో ఎంతోమందిని ఆకట్టుకున్నారన్నారు. అటెండర్ వెంకటరమణ, చీపర్ మునీరు, పాఠకులు మహమ్మద్, వెంకటరమణప్ప, రమేష్, రామాచారి, వెంకటప్ప, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

పథకాలతో పేదల జీవితాల్లో వెలుగు

విశాలాంధ్ర - అగళి : వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా రాష్ట్రాభివృద్ధి జరగాలంటే జగన్మోహన్ రెడ్డి ని మళ్ళీ గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి అభ్యర్థించారు. మండలంలోని ఇరిగేపల్లి గ్రామంలో గురువారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రతి గడపకు వెళ్లి సీఎం జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పథకాలను వివరించారు. ముఖ్యమంత్రి నాయకత్వాన్ని బలపరచాలన్నారు. మండల కన్వీనర్ మహేంద్ర, నాయకులు చంద్రప్ప, మండల సచివాలయ కన్వీనర్ శివన్న, మండల కోఆప్షన్ సభ్యుడు నాసిర్ సాబ్, సర్పంచులు మంజుల సతీష్, సన్నమ్మ రంగప్ప, కృష్ణప్ప, రామకృష్ణప్ప, శివకుమార్, మధు, లక్ష్మమ్మ హనుమంతురాయప్ప, ఎంపీటీసీ సభ్యులు జయమ్మ సురేష్, మంజుల సతీష్, లింగమ్మ బసవరాజు, గాయత్రి హేమంత్ రాజ్, విమల సదానంద, ఆరాధ్య బీసీ సెల్ నాయకుడు సోషల్ మీడియా కన్వీనర్ లింగరాజు, జయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గుర ువారం ముదిగుబ్బ మండల పరిధిలోని చిన్నకోట్ల పంచాయితీలోని ఎర్రగుంటపల్లి, మొగల్చెర్లోపల్లి గ్రామాలలో ధర్మవరం ఎమ్మెల్యే సోదరుడు కేతిరెడ్డి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని వీధి వీధి తిరుగుతూ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజల అందరితోనూ అడుగుతూ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని, గ్రామాలలోని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఇందుకూరు నారాయణరెడ్డి, జడ్పిటిసి శ్రీ తిరుమల సేవే నాయక్, గ్రామ సర్పంచ్ ఉదయ్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీలు, నాయకులు, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.